ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి



షాబాద్ : పోతుగల్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న టీచర్లను సన్మానించిన హెచ్ఎం రాజ్‌పాల్‌సింగ్, నాయకులు

కడ్తాల్, జూలై 27 : ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని, ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైనదని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హెచ్ఎం అరుణ, ఉపాధ్యాయురాలు సుగుణాదేవి, మాలతి, భాగ్యరేఖ, రేణుక, స్నేహలత, అలివేలు, సుజాత, జయంతి, రమాదేవిలు బదిలీపై వేరే మండలాలకు వెళ్లారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సన్మానం..

మండలంలోని గాన్గుమార్లతండా గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ ఆమనగల్లు మండలంలోని సీతారాంనగర్ తండాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో కందుకూరు గ్రామం నుంచి రాఘవేందర్ ఇక్కడికి వచ్చారు. శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులను నాయకులు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, నాయకులు భీక్యానాయక్, లక్పతినాయక్, శంకర్, పాండు, శ్రీను, భీమన్, రాజు, జగన్, మోత్యానాయక్, హరిలాల్, గణేశ్, జయేందర్ పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేయాలి

షాబాద్, జూలై 27 : ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పోతుగల్ జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాజ్‌పాల్‌సింగ్ అన్నారు. శనివారం మండలంలోని పోతుగల్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న ఎనిమిది మంది ఉపాధ్యాయులు విఠల్, సరిత, రవీందర్, చంద్రశేఖర్, విఠల్, అంజయ్య, జయ, వాణిలకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులందరూ పూలమాలలు, శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు, పదవీవిరమణలు తప్పనిసరి అని అన్నారు. కార్యక్రమంలో మం డల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆయూబ్, పాఠశాల ఉపాధ్యాయులు డేవిడ్, నర్సింహులు, రమేశ్‌కుమార్, సుధీర్, గోపాల్, సుమతీలత, కృష్ణ, రామేశ్వరి, లక్ష్మి, సీనియర్ నాయకులు నర్సింహులు, భార్గవ్‌రామ్, ముఖ్రుష రీఫ్, శ్రీనివాస్‌ముదిరాజ్, రవీంద్రనాయక్, కిషన్‌నాయక్, వాజీద్, యాదయ్య, కృష్ణయ్య, రాజు, కృష్ణారెడ్డి, దయానంద్, చంద్రశేఖర్, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సురేశ్ పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేటలో..

పెద్దఅంబర్‌పేట : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తారామతిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఐదుగురు ఉపాధ్యాయులను ప్రస్తుత బోధన సిబ్బంది, విద్యార్థులు శనివారం సన్మానించారు.

చేవెళ్ల రూరల్‌లో..

చేవెళ్ల రూరల్ : మండలంలోని దేవునిఎర్రవల్లి జడ్పీహెచ్ఎస్‌లో సేవలందించి బదిలీపై వెళ్లిన టీచర్లను గ్రామస్తులు, టీచర్లు సన్మానించారు. కార్యక్రమంలో టీచర్ పరమేశ్వర్, దేవునిఎర్రవల్లి మాజీ సర్పంచ్‌మాణిక్యరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ రాములు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

రోడ్డుపై మట్టి పోయించి.. మరమ్మతులు చేయించి..

రోడ్డు ఇలా.. ప్రయాణమెలా అనే శీర్షికతో ఈ నెల 21న నమస్తే తెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. యాచారం-కందుకూరు రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు అధ్వానంగా మారింది. రోడ్డంతా అడుగడుగునా గుంతలమయంగా మారింది. వర్షపు నీటితో చిన్నపాటి కుంటను తలపించింది. దీంతో వాహనదారులు, పాదచారులు ఆ రోడ్డుపై వెళ్లాలంటేనే నరకం చూస్తున్నారు. నమస్తే కథనానికి స్పందించిన అధికారులు శనివారం రోడ్డుపై ఏర్పడిన గుం తల్లో మట్టి పోయించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. -యాచారం, జూలై 27

హామీలు నెరవేర్చిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలి

ఇబ్రహీంపట్నం, జూలై 27 : హామీల అమల్లో ప్రభుత్వం విఫలమైందని.. ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ నాయకుడు గోపాల్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు 400 హామీలు ఇచ్చిం దని.. వాటిలో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని మండిపడ్డారు.

పాత గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి

తుర్కయాంజాల్ : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి తుర్కయాంజాల్ పాత గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి రమేశ్, రాష్ట్ర నాయకుడు శ్రవణ్‌కుమార్ గౌడ్ శనివారం తుర్కయాంజాల్ మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

విద్యార్థినికి ల్యాప్‌టాప్ బహూకరణ

తుర్కయాంజాల్, జూలై 27 : తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ సీఆర్‌పీఎఫ్ కాలనీకి చెందిన నాగేశ్వరి ఐఐటీ రాజస్థాన్‌లో సీటు సాధించిన సందర్భంగా శ్రీ ప్లే పాఠశాల చైర్మన్ ప్రవీణ్‌కుమార్ ఆమెకు ల్యాప్‌టాప్‌ను బహూకరించారు. అదేవిధంగా గ్రూప్స్ ప్రిలిమ్స్ సాధించి మెయిన్స్‌కు ప్రిపేర్ అవుతున్న శరత్‌చంద్రారెడ్డికి రూ.50 వేల ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీలత, రవీందర్‌రెడ్డి పాల్గొని నాగేశ్వరి, శరత్ చంద్రారెడ్డిలను సన్మానించారు.

విద్యార్థినులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఉన్నత శిఖరాలకు చేరాలి

తుర్కయాంజాల్, జూలై 27 : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాగన్నగూడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అన్నారు. 2023-2024 విద్యా సంవత్సరంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదోతరగతిలో గరిష్ఠ జీపీఏ సాధించిన విద్యార్థినులు బాటసింగారం విద్యార్థిని మేఘన, కొహెడ పాఠశాల విద్యార్థిని దీక్షత, రాగన్నగూడ పాఠశాల విద్యార్థిని దుర్గలక్ష్మిలను క్లాస్‌మెట్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో క్లాస్‌మెట్ క్లబ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసులు, ఎల్‌బీనగర్ అధ్యక్షుడు హరినాథ్, సభ్యులు క్రాంతి, సరస్వతి, హన్మంతు, మాజీ వార్డు సభ్యుడు సామ భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనను సక్సెస్ చేయాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, జూలై 27 : సీఎం రేవంత్‌రెడ్డి కల్వకుర్తి పర్యటనను విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి కొత్త గేట్ దగ్గర జరుగనున్న కేంద్ర మాజీ మంత్రి దివంగత జైపాల్‌రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమంతోపాటు అనంతరం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు హాజరవుతారన్నారు. సమావేశంలో డీసీసీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, మండల, మున్సిపల్ అధ్యక్షులు జగన్, మానయ్య, మాజీ మండలాధ్యక్షుడు రాములు, కేఎస్ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా, కేశవులు, కృష్ణా నాయక్, విజయ్‌రాథోడ్, ఖలీల్, అలీం తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం మార్గం అనుసరణీయం

నేటి యువత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ట సంస్థల చైర్మన్ రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపల్ పరిధి కుంట్లూరులోని గాంధీ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆవరణలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ట ఆధ్వర్యంలో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణయ్య, ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు సతీశ్‌కుమార్, విజయలక్ష్మి, గాంధీ సంస్థల ప్రతినిధులు ప్రభాకర్‌రెడ్డి, అర్జీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. -పెద్దఅంబర్‌పేట, జూలై 27

మాజీ ఎమ్మెల్యేకు నివాళి

తుర్కయాంజాల్, జూలై 27 : ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ వర్ధంతిని శనివారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ చౌరస్తాలో సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మున్సిపాలిటీ కార్యదర్శి, జిల్లా సభ్యుడు కిషన్ నాయకులు సత్యనారాయణ, భాస్కర్, శంకర్, అరుణ్‌కుమార్, శంకరయ్యలు నర్సింహ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు , స్థానికులు పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డు మృతి

ఆదిబట్ల, జూలై 27 : ఆదిబట్ల ఠాణా పరిధిలోని ఓ కంపెనీలో పనిచేసే సెక్యూరిటీ గార్డు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆదిబట్ల ఎస్ఐ రాజు కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రవీందర్‌కుమార్(22) ఆదిబట్లలోని ఓ కంపెనీలో ఓసీసీ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తూ.. కంపెనీ ఏర్పాటు చేసిన గదుల్లోనే ఉంటున్నాడు. కాగా గురువారం ఉదయం కంపెనీలో డ్యూటీకి వెళ్లలేదని రవీందర్ అతడి సోదరుడికి ఫోన్ చేసి చెప్పాడు. దీంతో అతడు రవీందర్‌కుమార్ నివాముంటున్న గదికి వెళ్లి చూడగా అప్పటికే రవీందర్‌కుమార్ గదిలోని కిటికీ గ్రిల్‌కు టవల్‌తో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని విగతజీవిగా పడి ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ సమావేశాల్లోనే పెట్టాలి

షాద్‌నగర్‌టౌన్, జూలై 27 : ఎస్సీ వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే పెట్టాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6,7 తేదీల్లో నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని టీఎమ్మార్పీఎస్, టీఎంఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమీపంలో శనివారం చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగయ్య, టీఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవి, మాసయ్య, కృష్ణయ్య, భీమ్‌రాజ్, బాల్‌నర్సింహ, శ్యామ్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయాభివృద్ధికి విరాళం

షాద్‌నగర్ టౌన్, జూలై 27 : షాద్‌నగర్ మున్సిపాలిటీలోని వేంకటేశ్వరాలయాభివృద్ధికి పట్టణానికి చెందిన సురేందర్ బాబు, సుదర్శన్ రూ.1,01,000 శనివారం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుకు విరాళంగా అందజేశారు. అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు కిశోర్, నాయకులు కుమార్‌గౌడ్, మురళీ మోహన్, భూపాల్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధి 14వ వార్డులోని హనుమాన్ ఆలయ అభివృద్ధికి ప్ర తి ఒక్కరూ కృషి చేయాలని కౌన్సిలర్ శ్వేతాపాండురంగారెడ్డి అన్నారు. శనివారం ఆలయంలోని హుండీ లెక్కింపును ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించారు.

ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు చెల్లించాలి

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య

చేవెళ్లటౌన్, జూలై 27 : ఉపాధి హామీ పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీపీఐ రాష్ట్ర అధ్యక్షుడు కాంతయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీకేఎంయూ రంగారెడ్డి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం శనివారం మండలకేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జిల్లా అధ్యక్షుడు అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి పథకంపై మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతున్నదన్నారు. ప్రభుత్వాలు మారినా.. పాలకులు మారినా వ్యవసాయ కార్మికుల బతుకులు మాత్రం మారడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య, ఐఏటీయూసీ జిల్లా అధ్యక్షుడు రామస్వామి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభులింగం, గీత పనివారల సంఘం జిల్లా నాయకుడు సుధాకర్ గౌడ్, సీపీఐ చేవెళ్ల మండల కార్యదర్శి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి కాపాడాలి

షాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో మొక్క నాటుతున్న ఎంపీడీవో అపర్ణ, హెచ్ఎం వసంతాయామిని

షాబాద్, జూలై 27 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని షాబాద్ ఎంపీడీవో అపర్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో వన మహోత్సవంలో భాగంగా విద్యార్థులతో కలిసి ఆమె మొక్కలు నాటి మాట్లాడారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటాలని ప్రజలకు సూచించారు. మొక్కలను పెంచితేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయన్నారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వసంతాయామిని, ఏపీవో వీరాసింగ్, పంచాయతీ కార్యదర్శి అనిత, కుమ్మరిగూడ మాజీ సర్పంచ్ రమేశ్‌యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ..

చేవెళ్ల రూరల్ : కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా తంగడిపల్లి గ్రామంలోని ప్రాథమిక, ఊరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. శనివారం విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి వాటి ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఊరెళ్ల జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మమ్మద్ ఇలియాస్, తంగడిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్, ఉపాధ్యాయులు కృష్ణ, ప్రకాశ్‌రెడ్డి, చాముండేశ్వరి, నర్మద, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కొత్తూరు : మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవేందర్ అన్నారు. తెలంగాణ వన మహోత్సవంలో భాగంగా కొత్తూరు మున్సిపాలిటీలో ఆయన మొక్క లు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, జగత్ రెడ్డి, శేషగిరిరావు, శివకుమార్, మున్సిపల్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆదిబట్ల, జూలై 27 : సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదిబట్ల ఎస్ఐ రాజు అన్నారు. శనివారం ఆదిబట్ల ఠాణా పరిధి, నాదర్‌గుల్ శ్రీ వంశీధర్ పాఠశాలలో సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దన్నారు. దానికి దూరంగా ఉండాలని.. ఎవరైనా విక్రయించినట్లు, కొనుగోలు చేసినట్లు తేలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోదలక్ష్మి, ఏవో మధుసూదన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

పెద్దఅంబర్‌పేట, జూలై 27: అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుల కథనం ప్రకారం.. నల్లగొండ జిల్లా చిట్యాల మండలానికి చెందిన స్వప్న (29), భర్త, ఐదునెలల బిడ్డతో కలిసి అబ్దుల్లాపూర్‌మెట్‌లో నివసిస్తున్నది. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న స్వప్న శనివారం సాయంత్రం ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించి, కేసును దర్యాప్తు చేస్తున్నారు.

రాధాకృష్ణ ట్రస్ట్ సేవలను విస్తరిస్తాం

ఓ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న రాధాకృష్ణ ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్

మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, జూలై 27 : రానున్న రోజుల్లో రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ సేవలను కల్వకుర్తి నియోజకవర్గవ్యాప్తంగా విస్తరిస్తామని ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండలంలోని సాలార్‌పూర్ గ్రామానికి చెందిన ఎల్లమ్మ, నేనావత్ సోమ్యా, కేతావత్ చంద్రు, సజి, గోవిందాయిపల్లి తండాకు చెందిన నేనావత్ జగ్రామ్, నేనావత్ ధర్మి, సభావట్ వాచ్యు, సభావట్ నాజీ, సభావట్ పీక్లి, సభావట్ బిక్కు, నాజీ, కడ్తాల్ గ్రామానికి చెందిన మాసనోళ్ల మణెమ్మ ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దశరథ్‌నాయక్ శనివారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించి రాధాకృష్ణ ట్రస్ట్ తరపున బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ వీరయ్య, మాజీ ఎంపీటీసీలు ప్రియ, రమేశ్‌నాయక్, సాయిలు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పంతూనాయక్, లాయక్‌అలీ, నర్సింహ, రామచంద్రయ్య, భిక్షపతి, మల్లయ్య, వెంకటేశ్, మహేశ్, బాబా, శ్రీశైలం, నరేశ్, అమ్జాద్, నరేశ్, కృష్ణయ్య, రాజు, యాదయ్య, హాజీ, చంద్రు, గోపాల్, జైపాల్, పాండు, సేవ్యా, శివరాం, అంజి, శ్రీకాంత్, వినోద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

గతుకుల రోడ్డును మొరంతో పూడ్పించి..

మండలంలోని సురంగల్ నుంచి శ్రీరాంనగర్ గ్రామం వరకు పంచాయతీరాజ్ రోడ్డు అడుగడుగునా గుంతలు పడి అధ్వానంగా మారింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్పందించిన శ్రీరాంనగర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి సుమారు నాలుగు కిలోమీటర్ల వరకు ఉన్న రోడ్డుపై గుంతల్లో మొరం పోయించి శనివారం చదును చేయించారు. దీంతో వాహనదారులు, గ్రామస్తులు ఆయన్ను అభినందిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్‌లు మాధవరెడ్డి, మహిపాల్, శివశంకర్, అమరేందర్‌రెడ్డి, రఘుగౌడ్, యాదయ్య, బల్వంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. -మొయినాబాద్, జూలై 27

జర్నలిస్టుపై దాడి గర్హనీయం

మొయినాబాద్, జూలై 27 : జర్నలిస్టు గణేశ్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై ఇలాంటి దాడులు మంచి పద్ధతి కాదన్నారు. పోలీసులు గణేశ్‌పై దాడి చేసిన వారిని గుర్తించి అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయనతోపాటు బీజేపీ మండలాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ప్రకాశ్, నర్సింహారెడ్డి, మాధవరెడ్డి, సుదర్శన్, బాలకృష్ణ, చంద్రశేఖర్‌యాదవ్ ఉన్నారు.

అక్రమంగా ఏర్పాటైన షాపులను తొలగించాలి

చేవెళ్ల రూరల్, జూలై 27: శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరామ్‌నగర్ కాలనీ 14వ వార్డులో అక్రమంగా వెలసిన షాపులను తొలగించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. కొందరు 60 ఫీట్ల రోడ్డును కబ్జా చేసి చిన్న,చిన్న షాపులను ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేదని వారు ఆందోళన నిర్వహించారు.

బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

చేవెళ్ల రూరల్ : మండలంలోని ఆలూరు, దుద్దాగు గ్రామాలకు ఇంతకుముందు ప్రతిరోజూ నైట్ ఆల్ట్ బస్సును నడిపేవారని, ఈనెల 18వ తేదీ నుంచి బస్సు రావడంలేదని దానిని వెంటనే పునరుద్ధరించాలని ఆలూరు మాజీ ఎంపీటీసీ తనయుడు అశోక్ అన్నారు. మెహిదీప ట్నం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.

జేఈ వ్యాక్సిన్ వేయించాలి

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారికి టీకా వేస్తున్న వైద్యులు

యాచారం, జూలై 27 : మెదడు వాపు వ్యాధి నివారణకు చిన్నారులకు జేఈ(జపానిస్ ఎన్సెఫలైటిస్) తప్పనిసరిగా వేయించాలని మండల వైద్యాధికారిణి రాజ్యలక్ష్మి అన్నారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 965 మంది చిన్నారులకు శనివారం జేఈ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. మెదడువాపు వ్యాధి నియంత్రణకు 9 నెలల నుంచి 15 ఏండ్ల వయసు గల చిన్నారులు, విద్యార్థులకు జేఈ వ్యాక్సిన్ వేయించాలన్నారు. మండలంలో ఆగస్టు 29 వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లోని చిన్నారులకు ఈ వ్యాక్సిన్‌ను పంపిణీ చేస్తామన్నారు.

ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 27 : తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారుల ఐక్యవేదిక కమిటీ అధ్యక్షుడు ధనుంజయ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక అబ్దుల్లాపూర్‌మెట్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలోని వైఎన్ఆర్ గార్డెన్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమకారులకు 250 గజాల ఇంటిస్థలం, గుర్తింపు కార్డులు, పింఛన్, వడ్డీలేని రుణాలు, ఉచిత ప్రయాణ సౌకర్యం, ఆరోగ్యబీమా కార్డులు తదితర హామీలను ప్రభుత్వ నెరవేర్చాలని కోరారు. సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి నిధులు కేటాయించాలని కోరారు. శీతాకాల సమావేశాల్లో వీటన్నింటిపై చర్చించి, హామీలు అమలుపర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జంగయ్